సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని

కార్యకర్తల నిర్ణయం మేరకే పార్టీ పనిచేస్తుంది

సమావేశంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

గిర్మాజీపేట, ఆగస్టు 4: బీఆర్ఎస్ ఉద్యమ పార్టీయే కాకుండా కార్యకర్తలను కాపాడుకునే పార్టీ అని, రానున్న రోజుల్లో ప్రతిదీ కార్యకర్తల నిర్ణయం మేరకే పని చేస్తుందని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. శివనగర్‌లోని తన నివాసంలో ఆదివారం ఆన 32 డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఏ ఒక్క కార్యకర్త అధైర్య పడొద్దని, అన్ని విధాలా అండగా ఉంటానని నన్నపునేని హామీ ఇచ్చారు. పదవులు అనుభవించి పార్టీని మోసం చేసి వెళ్లిన నాయకులను పట్టించుకోవద్దని, పార్టీ కోసం అహర్నిశలు పని చేసిన, పని చేస్తున్న కార్యకర్తలకు బీఆర్ఎస్ అన్నివిధాలా తోడుగా ఉంటుందని డివిజన్ నాయకులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో పార్టీ 32వ డివిజన్ అధ్యక్షుడు పొగాకు సందీప్, కుడా మాజీ డైరెక్టర్ మోడెం ప్రవీణ్, పరదేశి రాజేశ్, ఆడెపు భిక్షపతి, కొండ సూరి, రేణుక, గజ్జెల ఉపేందర్, ఎండీ దస్తగిరి, మాటేటి శ్యామ్, సతీశ్, మేరుగు శ్రీధర్, మోడెం రాజేశ్, రాయుడు, అన్వేశ్, జగన్, చింత వేణు, వంశీ, సతీశ్, చిరంజీవి, అక్మల్ పాల్గొన్నారు.

వార్షిక ఆడిట్‌తో లోపాల దిద్దుబాటు

డీఆర్‌డీఏ ఫైనాన్స్, పెన్షన్ జిల్లా అధికారి పరమాత్మ

ప్రతినిధులకు సూచనలు చేస్తున్న పరమాత్మ

వర్ధన్నపేట, ఆగస్టు 4: మండల, గ్రామైక్య సంఘాల ఆర్థిక లావాదేవీలపై వార్షిక ఆడిట్ చేస్తేనే ఎలాంటి లోపాలు జరగకుండా ఉంటాయని డీఆర్‌డీఏ ఫైనాన్స్, పెన్షన్ విభాగం అధికారి పరమాత్మ సూచించారు. మండలకేంద్రంలోని బృందావన మండల సమాఖ్య కార్యాలయంలో రాయపర్తి, పర్వతగిరి, సంగెం వర్ధన్నపేట మండలాల వార్షిక ఆడిట్ కార్యక్రమానికి ఆయన హాజరై మహిళా సంఘాల ప్రతినిధులకు సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలోని అన్ని మండల సమాఖ్యల ఆర్థిక లావాదేవీలను 2023-24కు సంబంధించి ఆడిట్ చేపట్టినట్లు చెప్పారు. ప్రధానంగా ఆడిట్ అధికారులు రికార్డుల్లో పొరపాట్లను గుర్తించి మండల సమాఖ్య ప్రతినిధులు, మండలస్థాయి అధికారులకు తెలియజేయాలని సూచించారు. దీని వల్ల వార్షిక బడ్జెట్లు పారదర్శకంగా తయారు అవుతాయని వివరించారు. కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షురాలు ఎడ్ల అరుణ, ఏపీఎంలు వేణు, కృష్ణ మూర్తి, సీసీ రమేశ్ పాల్గొన్నారు.

కేఎంసీలో వైద్యాధికారులకు సన్మానం

వరంగల్‌చౌరస్తా, ఆగస్టు 4: కాకతీయ మెడికల్ కళాశాల అభ్యున్నతికి, ఎంజీఎం హాస్పిటల్ అభివృద్ధికి వైద్యాధికారులు మోహన్‌దాస్, చంద్రశేఖర్ చేసిన కృషి అభినందనీయమని కేఎంసీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అధ్యక్షతన ఆడిటోరియంలో ఆదివారం ఏర్పాటు చేసిన కృతజ్ఞ సన్మాన కార్యక్రమంలో ఇటీవల బదిలీపై వెళ్లిన కేఎంసీ మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్‌ను కేఎంసీ వైద్య విద్యార్థులు గజమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కేఎంసీలో వైద్య విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించడంతోపాటు విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించి కేఎంసీ ఖ్యాతిని పెంచారన్నారు. అదేవిధంగా డాక్టర్ చంద్రశేఖర్ హయాంలో ఎంజీఎం హాస్పిటల్ చాలా మైలురాళ్లను అధిగమించి నూతన విభాగాలను ఏర్పాటు చేసుకోవడంతోపాటు కరోనా సమయంలో వైద్య సేవల్లో ముందు వరుసలో నిలిచిందన్నారు. అనంతరం ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ రామ్‌కుమార్‌రెడ్డిని వైద్య విద్యార్థులు శాలువాతో సత్కరించారు.

కేఎంసీ మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్‌ను గజమాలతో సత్కరిస్తున్న వైద్యులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318996

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును.
డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కేసీఆర్ సర్కార్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి

- నర్సంపేటకు జిల్లా ఆసుపత్రిని తీసుకొచ్చిన ఘనత పెద్దికే దక్కింది
- నియోజకవర్గానికి శాపమైన కాంగ్రెస్ పాలన
- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సారంగపాణి
- నర్సంపేట మెడికల్ కళాశాల అనుమతిపై కొనసాగుతున్న సంబురాలు

సంబురాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు

నల్లబెల్లి బస్టాండ్ ఆవరణలో స్వీట్లు పంపిణీ చేస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు సారంగపాణి

నల్లబెల్లి, ఆగస్టు 4: మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషితో కేసీఆర్ సర్కార్ సహకారంతో నర్సంపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బానోత్ సారంగపాణి అన్నారు. పెద్ది కృషితోనే నర్సంపేటకు జిల్లా ఆసుపత్రితోపాటు క్రిటికల్ కేర్ సెంటర్, మెడికల్ కళాశాల ఏర్పాటుకు కేసీఆర్ సర్కారు రూ. 132 కోట్ల నిధులు మంజూరు చేసిందని గుర్తుచేశారు. నర్సంపేటలో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలలో త్వరలో తరగతులు ప్రారంభం కానున్న నేపథ్యంలో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నల్లబెల్లి మండలకేంద్రంలో ఆదివారం సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే పెద్ది చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి స్వీట్లు పంపిణీ చేశారు. నియోజకవర్గానికి జిల్లా ఆసుపత్రిని తెచ్చిన ఘనత పెద్ది సుదర్శన్‌రెడ్డికే దక్కిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం నియోజకవర్గానికి మరో శాపంగా మారిందన్నారు. అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అన్న చందంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో భూటకపు వాగ్దానాలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి సర్కార్ అమలును విస్మరిస్తూ ప్రజలను మరోమారు తప్పుదోవ పట్టించేందుకు రుణమాఫీ డ్రామాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్‌గుప్తా, మోహన్‌రెడ్డి, పవన్, భట్టు సాంబయ్య, క్యాతం శ్రీనివాస్, నరహరి, కుమారస్వామి, వీరస్వామి, ప్రకాశం, కొండోజు వెంకన్న, రమేశ్, రాజేంద్రాచారి, అఖిల్, నన్నెసాహేబ్, రాంబాబు, సురేశ్, శ్రీనివాస్, సదయ్య, చంద్రమౌళి, సాంబయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మార్గంలో ప్రవహిస్తున్న మురుగునీరు

మెయిన్ రోడ్డుపై మురుగునీరు

తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రజలు, వ్యాపారులు

పోచమ్మమైదాన్, ఆగస్టు 4: వరంగల్ ఎంజీరోడ్డులో మురుగు నీరు ప్రవహిస్తోంది. పాత వార్త కార్యాలయం ఎదురుగా ఉన్న మురుగు కాల్వ నుంచి ఉబికివస్తున్న మురుగునీరు మెయిన్ రోడ్డుపై ప్రవహిస్తున్నా గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 20 రోజుల నుంచి మురుగునీరు నుంచి నడవలేకపోతున్నామని, రోడ్డు వెంట ఉన్న షాపులకు వెళ్లాలంటూ ఇబ్బందులు పడుతున్నామని వ్యాపారులు వాపోతున్నారు. చివరకు ఈ మురుగునీరు ఎంజీఎం మెయిన్ గేట్ దాటే వరకూ ప్రవహిస్తుండడంతో పాదచారులు సైతం ఇక్కట్లు పడుతున్నారు. అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

మంత్రికి వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

ఎఫ్‌టీఎల్ నిబంధనలు తొలగించాలి

గిర్మాజీపేట, ఆగస్టు 4: భద్రకాళీ ట్యాంక్‌బండ్ చుట్టూ ఉన్న సంతోషిమాత, సాయినగర్, బృందావన, ఎన్‌టీఆర్‌నగర్ కాలనీల ప్రజలు ఆదివారం రాష్ట్ర దేవాదాయ, పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖను డివిజన్ అధ్యక్షుడు కురిమిళ్ల సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా ఎఫ్‌టీఎల్ నిబంధనలను తొలగించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఏ ఒక్కరి ఇల్లు కూల్చబోమని హామీ ఇచ్చారు. ఎవరైతే ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని కట్టడాలు కొనసాగిస్తున్నారో అలాంటి వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించనుందని స్పష్టం చేశారు.

నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి రద్దు

ఖిలావరంగల్, ఆగస్టు 4: కలెక్టరేట్‌లో నేడు నిర్వహించనున్న ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాల్లో అధికారులు నిమగ్నమైనందున ఈ వారం ప్రజావాణిని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు ఫిర్యాదు అందించేందుకు నేడు కలెక్టరేట్‌కు రావొద్దని కోరారు.

బల్దియా గ్రీవెన్స్ రద్దు

వరంగల్: గ్రేటర్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించే గ్రీవెన్స్‌ను రద్దు చేస్తున్నట్లు కమిషనర్ అశ్వినీ తానాజీ వాకేడే తెలిపారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

పోటీలను విజయవంతం చేయాలి

గిర్మాజీపేట, ఆగస్టు 4: ప్రభుత్వం నేటి నుంచి శుక్రవారం వరకు నిర్వహించనున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం అన్ని పాఠశాలల్లో వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు, పారిశుధ్యం, మొక్కల పెంపకం అంశాలపై నిర్వహించనున్న ఉపన్యాస, వ్యాసరచన పోటీల్లో విద్యార్థులందరూ పాల్గొని విజయవంతం చేయాలని డీఈవో వాసంతి కోరారు. పోటీల్లో విద్యార్థులు పాల్గొనేలా ఎంఈవోలు, మండల నోడల్ అధికారులు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, అన్ని యాజమాన్య పాఠశాలల హెచ్ఎంలు చొరవ చూపాలని కోరారు. వివరాలకు జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్‌ను 9848878455 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

ప్రమాదవశాత్తు పూరిల్లు దగ్ధం

కాలిన నోట్లను చూస్తూ విలపిస్తున్న వృద్ధురాలు

చెన్నారావుపేట, ఆగస్టు 4: నిప్పు రవ్వలు పడి పూరిల్లు దగ్ధమైన ఘటన జోజిపేట నారాయణతండాలో జరిగింది. గ్రామానికి చెందిన సంద ఈరవ్వ(75) కూలీనాలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నది. ఆదివారం తన పూరింట్లో వంట ముగించుకుంది. అనంతరం ఇంట్లో కరెంటు సమస్య ఉండడంతో ఎలక్ట్రీషియన్‌ను తీసుకొచ్చేందుకు బయటకు వెళ్లింది. ఈ క్రమంలో కట్టెల పొయ్యిలో మిగిలి ఉన్న నిప్పు రవ్వలు పడి ఇల్లు దగ్ధమైంది. దీంతో వృద్ధురాలి దుస్తులు, పక్కబట్టలు, వంట సామగ్రితోపాటు రూ. 4500 నగదు కాలిపోయినట్లు బాధితురాలు విలపించింది.

సత్యనారాయణకు సాహితీ పురస్కారం



సత్యనారాయణకు పురస్కారం అందజేస్తున్న సాహితీవేత్తలు

పోచమ్మమైదాన్, ఆగస్టు 4: వరంగల్‌లోని సహృదయ సాహిత్య సాంస్కృతక సంస్థ, అనంతలక్ష్మీకాంతం శారదా పీఠం హైదరాబాద్ ఆధ్వర్యంలో హనుమకొండలోని పీఆర్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం రేవూరి లక్ష్మీకాంతారావు శతజయంతి సభ నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు గిరిజా మనోహరబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణకు అనంతలక్ష్మీకాంత సాహితీ పురస్కారం ప్రదానం చేశారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కృష్ణమూర్తి, ఆచార్య బన్న ఐలయ్య, కేంద్రీయ విద్యాలయం విశ్రాంత అచార్యులు డీఎస్ఎన్ మూర్తి, ప్రసార భారతి న్యూఢిల్లీ విశ్రాంత అదనపు డైరెక్టర్ డాక్టర్ రేవూరి పద్మనాభరావు, సంస్థ బాధ్యులు వనం లక్ష్మీకాంతరావు, డాక్టర్ ఎన్‌వీఎన్‌చారి, మనోహర్‌రావు, పి.భాస్కర్‌రావు, నాగరాజు, కళా రాజేశ్వర్‌రావు, అంపశయ్య నవీన్, శ్రీనివాసరావు, డాక్టర్ గుంజి వెంకటరత్నం, శ్రీనివాసమూర్తి, మురళీధర్, దినకర్, రామోజు సుందరమూర్తి పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు

వెంకటనారాయణను సన్మానిస్తున్న సభ్యులు

గిర్మాజీపేట/నర్సంపేటరూరల్, ఆగస్టు 4: స్నేహితుల దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. వరంగల్ వాసవీ క్లబ్ సభ్యులు పిన్నవారివీధిలోని కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు పూర్వ అధ్యక్షులను సత్కరించారు. ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకుంటూ ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కట్టుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ తోట మార్కండేయ, కార్యదర్శి పల్లెర్ల వీరన్న, ఆర్‌సీ పుల్లూరు కిశోర్, జడ్పీ ప్రొఫెసర్ గుంటూరు వెంకటనారాయణ, సభ్యులు పాల్గొన్నారు. నర్సంపేట మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో స్నేహితుల దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. లక్నేపల్లిలోని బాలాజీ టెక్నో స్కూల్, శివాని హై స్కూల్‌ల్లో చిన్నారులు, విద్యార్థులు, యువకులు, ఉపాధ్యాయులు ఒకరికొకరు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

రైతు పక్షపాతిగా వ్యవహరించాలి: నాగుర్ల

జ్యోతిప్రజ్వలన చేస్తున్న నాగుర్ల వెంకటేశ్వర్లు

ఖిలావరంగల్, ఆగస్టు 4: కంపెనీల నుంచి అధిక లాభాలు ఆశించకుండా డీలర్లు రైతు పక్షపాతిగా వ్యవహరించాలని తెలంగాణ రాష్ట్ర రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్, ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. శివనగర్‌లోని ది వరంగల్ ఫెస్టిసైడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ భవనంలో ఆదివారం బేయర్ డీలర్స్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా వెంకటేశ్వర్లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ఎక్కువగా డీలర్లనే నమ్ముతారన్నారు. డీలర్లు రైతులకు మేలు చేయాలని సూచించారు. నిబంధనల ప్రకారం మాత్రమే విత్తనాలు, పురుగు మందులు విక్రయించాలని కోరారు. కార్యక్రమంలో నవత ఆగ్రో కెమికల్స్ ప్రతినిధులు నరేందర్‌కుమార్, రంజిత్, బేయర్ కంపెనీ కమర్షియల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, క్యాంపెయిన్ మేనేజర్ నారాయణ రెడ్డి, బిజినెస్ మేనేజర్ సతీశ్ పాల్గొన్నారు.

'కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలి'

మాట్లాడుతున్న టాక్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు

గిర్మాజీపేట, ఆగస్టు 4: అసంఘటిత రంగంలోని కార్మికులకు న్యాయం చేసేలా ప్రభుత్వం సమగ్ర చట్టం రూపొందించాలని టాక్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల నాగరాజు డిమాండ్ చేశారు. చార్‌బౌలీలోని పద్మశాలీ భవన్‌లో ఆదివారం రాష్ట్ర టాక్స్ కార్మికుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, కార్మికుల ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు, వారి పిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం, కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్రం కార్మికుల కోసం సమగ్ర చట్టం రూపొందించకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో అధ్యక్షుడు సీహెచ్.రవి, నాయకులు దాసరి రమేశ్, రామ సురేందర్, సందీప్, విజయ్, రాజేశ్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పొదుపును అలవర్చుకోవాలి

నర్సంపేటరూరల్, ఆగస్టు 4: ప్రతి ఒక్కరూ పొదుపును అలవర్చుకోవాలని గురిజాల పీఏసీఎస్ చైర్మన్ ఆకుల రమేశ్‌గౌడ్ అన్నారు. గ్రామంలో ఆదివారం కౌండిన్య పొదుపు సంఘం వార్షిక మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఐదేళ్లుగా సంఘంలో చేపట్టిన కార్యక్రమాలపై చర్చించారు. సభ్యులు సమష్టిగా పొదుపు చేయడం వల్ల ఆర్థిక పరిపుష్టి సాధిస్తారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొడిశాల మమత-సదానందంగౌడ్, సంఘం ముఖ్య సలహాదారుడు మల్లికార్జున్‌గౌడ్, సంఘం ప్రధాన కార్యదర్శి మర్ధ గణేశ్‌గౌడ్, కోశాధికారి గొడిశాల సతీశ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

పరపతి సంఘం 12 వార్షికోత్సవం

పోచమ్మమైదాన్: దేశాయిపేటలోని లక్ష్మి సహృదయ పరపతి సంఘం 12వ వార్షికోత్సవ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తాళ్లూరి రామారావు, ఉపాధ్యక్షులుగా బజ్జూరి మహేంద్రనాథ్, బలభక్తుల శ్రీహరి, ప్రధాన కార్యదర్శిగా మామిడి రమేశ్, సంయుక్త కార్యదర్శిగా వంగా దుర్గాప్రసాద్, కోశాధికారిగా రామచంద్రమూర్తి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు వేముల వెంకటేశ్వర్లు, సలహాదారు గజ్జి రవి పాల్గొన్నారు.

రైలు కిందపడి ఒకరి ఆత్మహత్య

ఖిలావరంగల్. ఆగస్టు 4: ఎల్గూరు-నెక్కొండ రైల్వేస్టేషన్ల మధ్య సుమారు 55 ఏళ్ల వయస్సు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి ఆదివారం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ సుదర్శన్ తెలిపారు. రైల్వే అధికారుల ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని ఎంజీఎం దవాఖాన మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు వరంగల్ జీఆర్పీ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

పెళ్లి కావడం లేదని.. మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

వర్ధన్నపేట, ఆగస్టు 4: పెళ్లి కావడం లేదని మనస్తాపంతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలకేంద్రంలో జరిగింది. ఎస్సై ప్రవీణ్ కథనం ప్రకారం.. మండలకేంద్రంలోని ఫిరంగిగడ్డకు చెందిన చెన్నబోయిన మహేశ్(33) ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఎంతకూ పెండ్లి సంబంధాలు రాకపోవడంతో కొంతకాలంగా మనోవేదనకు గురవుతున్నాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి వాగులో చేపలు పట్టేందుకు వెళ్లి అర్ధరాత్రి తిరిగి ఇంటికి వచ్చి నిద్రించాడు. ఆదివారం తెల్లవారుజామున వలతో ఇంటి పిల్లర్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ధర్మారంలో మద్యం మత్తులో మరొకరు..

గీసుగొండ: మద్యం మత్తులో ఒకరు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన వరంగల్ ధర్మారంలో జరిగింది. సీఐ బాబులాల్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కరెడ్ల గోపి(40) మద్యానికి బానిసై నిత్యం భార్యాపిల్లలను కొట్టేవాడు. శనివారం రాత్రి తాగిన మైకంలో భార్యాపిల్లలతో గొడవపడి కొట్టాడు. దీంతో భార్య లక్ష్మి తన పిల్లలతో కలిసి అదే గ్రామంలో నివాసముంటున్న సోదరి ఇంటికి వెళ్లి రాత్రి అక్కడే నిద్రించింది. ఆదివారం ఉదయం 8 గంటలకు పక్కింట్లో ఉండే రమేశ్ బాధితుడి ఇంటి తలుపులు తీసి చూడగా గోపి ఫ్యాన్‌కు ఉరేసుకొని వేలాడుతూ కనిపించాడు. వెంటనే అతడు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

గురుకులంలో తాగునీటి తిప్పలు

నెక్కొండ, ఆగస్టు 4: పెద్దకోర్పోలులోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో తాగునీటి సమస్యతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. గురుకులంలో ఏర్పాటు చేసిన ప్యూరిఫైర్ వాటర్ ప్లాంట్ మరమ్మతుకు వచ్చింది. నెలలు గడుస్తున్నా రిపేరుకు నోచుకోలేదు. దీంతో విద్యార్థులకు గురుకులంలోని చేతిపంపు నీరే దిక్కవుతున్నది. గత విద్యా సంవత్సరం చివరలో వాటర్ ప్లాంట్ చెడిపోగా ఈ విద్యా సంవత్సరం ఆరంభమైనా అధికారులు పట్టించుకోవడం లేదని విద్యార్థులు వాపోతున్నారు.

అర్డర్ కాఫీని చూపుతున్న మత్స్యకారులు

'చేపలు పట్టే అవకాశం కల్పించాలి'

పర్వతగిరి, ఆగస్టు 4: కొంకపాకలోని కొంకాలమ్మ కుంటలో తమను చేపలు పట్టకుండా కొన్నేళ్ల నుంచి మూడెత్తులతండాకు చెందిన వ్యక్తులు అడ్డుకుంటున్నారని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం చేపలు పట్టేందుకు కుంట వద్దకు వెళ్లగా తండా వాసులు తమతో వాగ్వాదానికి దిగారని వాపోయారు. గతంలో మత్స్యకారులను ఇలాగే ఇబ్బంది పెట్టగా తహసీల్దార్, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన క్రమంలో వారు అర్డర్ కాఫీ ఇచ్చారని గుర్తుచేశారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని మత్స్యకారులు అల్లాడి ఎల్లాస్వామి, అల్లాడి దయాకర్, బండారి దేవేందర్, గోదారి దేవేందర్, శిరబోయిన యాకయ్య, సాంబరాజు, మహేందర్, మాంకాల సుమన్, ముద్రబోయిన దుర్గయ్య, దండు శ్రీనివాస్, అల్లాడి పరశురాములు కోరారు.

సిబ్బంది నియామకానికి దరఖాస్తులు

సంగెం, ఆగస్టు 4: గవిచర్ల మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో పని చేసేందుకు బోదనేతర సిబ్బంది నిమామకానికి తాత్కాలిక పద్ధతిలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో ఎన్.విజయ్‌కుమార్ తెలిపారు. హెడ్‌కుక్, అసిస్టెంట్ కుక్ నియామకానికి మండలానికి చెందిన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. హెడ్‌కుక్ 10వ తరగతి, అసిస్టెంట్ కుక్ 7వ తరగతిలో